గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-07-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-07-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-07-19 | 2023-07-20 | 2023-07-21 | 2023-07-22 | 2023-07-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 35.2 | 33.8 | 34.5 | 35.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.0 | 26.0 | 26.4 | 25.8 | 25.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 70 | 67 | 75 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 52 | 53 | 59 | 55 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 8 | 9 | 11 | 12 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 270 | 290 | 260 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 5 | 5 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం రాగి, కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు కిలో విత్తనానికి 2 గ్రా. కర్బండిజమ్ (లేదా) 3 గ్రా. మాంకోజెబ్ తో కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జూలై మొదటి పక్షం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం పిలక దశలో వున్న వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు తప్పనిసరిగా రాక్సిల్ 1 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి.రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. • పొడి వాతావరణం మరియు అధిక వేగంతో వీచే |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | గాలులకు వేరుశనగ పంట వడబారి రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |